## లక్షుంపల్లి లో వైసిపి,టీడీపి వర్గాల మధ్య ఘర్షణ



రాజంపేట అర్బన్ ,మే 14 ప్రభాతవార్త లిఅన్నమయ్య జిల్లా రాజంపేట మండలం లక్షుమ్ పల్లెలో టిడిపి , వైసిపి కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది.సోమవారం రాత్రి జరిగిన ఈ ఘర్షణలో టిడిపికి చెందిన మహేష్ అనే వ్యక్తి తలపై తీవ్ర గాయాలు.వైసీపీ కి చెందిన పెంచలయ్య కూడా గాయాలు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.తీవ్ర గాయాలైన మహేష్ ను తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.ఘర్షణకు కారణం ఎన్నికల వ్యవహరమేనని సమాచారం.

వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



రాజంపేట రిటర్నింగ్ అధికారి మోహన్ రావు సమక్షంలోకంటైనర్లో ఈవీఎంలు పెట్టి సీల్ చేస్తున్న దృశ్యం

# మిథున్- కిరణ్ మధ్య హోరా హోరీ పోరు



రాజంపేట అర్బన్ ,మే 14 ప్రభాతవార్త గతంలో ఎన్నడూ లేని విధంగా పోలింగ్ అర్ధరాత్రి వరకు కొనసాగడం ప్రధాన రాజకీయ పక్షాల్లో తమకు అనుకూలమని ఒకరంటే తమకే అనుకూలమని మరొకరు ధీమాగా చెబుతున్నారు. పోలింగ్ ముగియడంతో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు కాకి లెక్కల్లో మునిగి తేలుతున్నారు. ఎవరి అనుకూలతలు , ప్రతికూలతలు ఆధారంగా లెక్కలు కడుతున్నారు. ఓటరు నాడీ కంటే ఓటు కు నోటు పైనే ధీమాగా ఉన్నారు. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం లో పోలింగ్ అనంతరం విశ్లేషణ పరిశీలిస్తే వైసిపి అభ్యర్థి మిథున్ రెడ్డి, బిజెపి అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి మధ్య హెూరాహెూరీగా పోరు జరిగినట్టు స్పష్టంగా తెలుస్తోంది. పలు నియోజకవర్గాలలో క్రాస్ వోటింగ్ జరిగినట్లు ప్రాథమిక సమాచారం. క్రాస్ ఓటింగ్ అసెంబ్లీ అభ్యర్థుల విజయవకాశాలపై పడే ప్రభావం లేకపోలేదు. అన్నమయ్య జిల్లాలో 76.12 శాతంఓట్లు పోలయ్యాయి. పోలింగ్ శాతం తగ్గడంపై అర్ధం కావడం లేదు. కడప జిల్లాలో 78.72 శాతం పోలింగ్ నమోదయింది. కడప పార్లమెంటు నియోజకవర్గంలో షర్మిల ప్రభావం ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉంటుందో వైసిపి అభ్యర్థికి ప్రతికూలమయ్యే అవకాశాలు లేకపోలేదు.

- అర్ధరాత్రి వరకు కొనసాగిన పోలింగ్
- కడప జిల్లాలో 78.72 శాతం
- అన్నమయ్య జిల్లాలో 76.12 శాతం
- కాకి లెక్కల్లో నేతలు
- ' నోటు 'మార్చేనా అభ్యర్థుల తలరాత
- పోల్ మేనేజ్మెంట్ లో వెనుకబడ్డ టిడిపి

అన్నమయ్య జిల్లాలోని ఆరు అసెంబ్లీ స్థానాలతో పాటు, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరునియోజవర్గంలో జరిగిన పోలింగ్ సరళి పరిశీలిస్తే వైసీపీ విజయవకాశాలపై స్పష్టంగా ప్రభావం చూపే అవకాశాలు కని స్తున్నాయి. గతంలో పార్లమెంట్ అభ్యర్థికి ఈ నియోజకవర్గంలోని లభించే మెజార్టీ పైనే విజయ అవకాశాలు ఆధారపడి ఉండేవి. ఆ తర్వాత పీలేరు నియోజవర్గంలో కూడా ఇదే పరిస్థితి కల్పించేది. మొదటిసారి ఈ రెండు నియోజకవర్గాలలో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర పోటీ ఇచ్చినట్లు ప్రాథమిక సమాచారం. దీనికి తోడు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లో 20,000 మెజార్టీ మెజార్టీ వచ్చే పరిస్థితి కనిపించడం లేదని తెలుస్తోంది. ఎంపీ మిథున్ రెడ్డి గెలుపు ఖాయమని చెబుతున్నారు. మరోవైపు మాజీ సీఎం, రాజంపేట బిజెపి అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి స్వల్ప మెజారిటీతోనైనా తానే విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. అన్నమయ్య జిల్లా పరిధిలోని పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లె, మదనపల్లె సెగ్మెంట్లో తనకే మెజార్టీ వస్తుందని కిరణ్ భావిస్తున్నట్లు సమాచారం. మన వైపు రాజంపేట నియోజక వర్గంలో కూడా క్రాస్ ఓటింగ్ తో తనకే మెజార్టీ లభిస్తుందని బల్ల గుద్ధి చెబుతున్నారు. రైల్వే కోడూరులో మాత్రం వైసిపి వర్గాల్లోనే విభిన్న వాదన వినిపిస్తోంది. జనసేన అసెంబ్లీ అభ్యర్థికి ఒక ఓటు , మిథున్ రెడ్డికి ఒక ఓటు, వైకాపా లోని ఒక వ్యతిరేకవర్గం పనిచేసినట్లు సమాచారం. ఎమ్మెల్యే శ్రీనివాసులకు ప్రతికూలంగా ఓ సామాజిక వర్గం కొన్ని మండలాల్లో పనిచేసినట్లు సమాచారం. రాజంపేట, తంబళ్ల పల్లె ,మదనపల్లె అసెంబ్లీ సెగ్మెంట్లలో పోల్ మేనేజ్మెంట్ లో తెలుగుదేశం వెనుకబడినట్లు సమాచారం. దీనికి తోడు అధికార వైసిపి పెద్ద ఎత్తున ఓటుకు నోటు పక్కాగా పంచినట్లు తెలుస్తోంది. పక్కగా పంపకంపైనే వైసీపీ ధీమాగా కనిపిస్తోంది. అయితే ప్రభుత్వ వ్యతిరేక ఓటు తమకు లబ్ధి చేకూతుందని తెలుగుదేశం వర్గాలు భావిస్తున్నాయి. ఏది ఏమైనా నియోజకవర్గం లో వైకాపాకు లభించే మెజార్టీ పై ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి విజయ అవకాశాలు. రాయచోటిలో టిడిపి , వైసిపి అభ్యర్థులు విజయం పై ఇద్దరూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అధికార వైకాపా జగన్ సభలతోనూ, తెలుగుదేశం-జనసేన- బిజెపి కూటమి ప్రధాని మోడీ, చంద్రబాబు -పవన్ కళ్యాణ్ సభలతో ఎవరికి ఎక్కువ లబ్ధి లభిస్తుందో అంతు పట్టడం లేదు. పీలేరులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి విజయంపై ధీమాగా ఉన్నారు. మొత్తానికి ఇంకా కొన్ని రోజులపాటు అసెంబ్లీ సెగ్మెంట్లో బలాబలాలపై కాకి లెక్కలు కొనసాగుతూనే ఉంటాయి

## నా గెలుపునకు కృషి చేసినందుకు ధన్యవాదాలు - మండిపల్లిరాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి అర్బన్, మే 14, ప్రభాతవార్త: రాష్ట్రానికి సీఎంగా చంద్రబాబునాయుడు ప్రమాణం చేయబోతున్నారని రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు నాపై నమ్మకం ఉంచి నన్ను మొదటి విడతలోనే నా పేరును ప్రకటించిన తరువాత అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా నా వెంట ఉండి అన్ని రకాలుగా నన్ను సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలియజేస్తూ వారి రుణం ఎప్పుడు తీర్చుకోలేనని చెప్పారు. నా గెలుపునకు ఎండలో కూడా నిలబడి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపిస్తున్నందుకు అందరికీ రుణపడి ఉంటానని తెలిపారు. రాయచోటి ప్రజల కష్టాలు తీరుస్తానని తెలిపారు. ఎన్నికల సమయంలో నేనిచ్చిన వాగ్దానాలు అన్ని తప్పకుండా నెరవేరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా, టీడీపీ నాయకులు సురేష్, ఖాదర్, మొహిద్దీన్, ఎజాస్, అతావుల్లా, సుల్తాన్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూంలకు చేరిన ఈవీఎంలు

రాయచోటి అర్బన్, మే 14, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 1609 పోలింగ్ కేంద్రాలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సంబంధించిన ఈవీఎంలన్నీ స్ట్రాంగ్ రూంలకు చేరాయి. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ అధికారులు స్ట్రాంగ్ రూంలలో పోల్డ్ ఈవీఎంలను పకడ్బందీగా భద్రపరిచారు. మంగళవారం జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్, ఎన్నికల అబ్జర్వర్‌లు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లాలోని పోలింగ్ కేంద్రాల నుంచి వచ్చిన ఈవీఎంలను పట్నంలోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలలో పకడ్బందీగా భద్రపరిచి సీల్ వేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని పార్లమెంటు, అసెంబ్లీకి సంబంధించి నియోజకవర్గాల వారీగా రాజంపేట, కోడూరు, రాయచోటి, తంబళ్లపల్లె, పీలేరు, మదనపల్లి ఆరు నియోజకవర్గాలకు సంబంధించిన పోల్డ్ ఈవీఎంలను శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూంకు తరలించి సీల్ వేయడం జరిగిందన్నారు. జూన్ 4వ తేదీ కౌంటింగ్ సందర్భంగా అదే రోజు ఉదయం అబ్జర్వర్లు వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో సీల్ తొలగించి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డీఆర్ఓ సత్యనారాయణ, ఆర్డీవోలు, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కొండెక్కిన కూరగాయల ధరలు

### కొనలేం...తినలేం...అంటున్న ప్రజలు

### - ఘాటెక్కిన పచ్చిమిర్చి- ఠారెత్తిస్తున్న టమోటా

మదనపల్లె, మే 14 ప్రభాతవార్త : కూరగాయల ధరలు కొండెక్కాయి. సామాన్య ప్రజలు కొనలేం..తినలేమంటూ ఆవేదన చెందుతున్నారు. ఏ కూరగాయ తీసుకొన్నా ధరలు ఆకాశానంటుతున్నాయి. వేసవిలో ఎండలు భగ భగ మండిపోతున్నాయి. అదే రీతిలో కూరగాయల ధరలు కూడా భగ్గుమంటున్నాయి. వేసవి తీవ్ర కూరగాయల ధరలతో సామాన్యులు, మద్యతరగతి ప్రజలు విలవిలలాడుతున్నారు. టమోటా కిలో ధర రూ.30కి చేరి వినియోగదారులను ఠారెత్తిస్తుండగా, పచ్చిమిర్చి తానేమి తక్కువ కాదంటూ కిలో రూ.80లకు చేరి నషాళానికి ఎక్కుతోంది. ఏ కూరగాయలు కొనాలన్నా ధరలు ఆకాశానంటుతున్నాయి. సామాన్య ప్రజలు కూరగాయలు కొనలేమంటూ బిక్కమొకాలువేస్తున్నారు. ఏ కూరగాయ తీసుకొన్నా కేజి రూ.70ల పైమాటే.





గత 30రోజులుగా కూరగాయల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. కూరగాయల పంటలను అరకొరకగా సాగు చేయడం వల్లే ధరలు భారీగా పెరిగాయని ఇటు రైతులు, అటు వ్యాపారస్తులు చెబుతున్నారు. మంగళవారం పట్టణ దినసరి మార్కెట్‌లో కూరగాయల ధరల వివరాలు ఇలా ఉన్నాయి. టమోటా కిలో రూ.30లు విక్రయించారు. అదే విదంగా మిరప రూ.70నుంచి 100వరకు, మునగ రూ.60నుంచి 80 వరకు, కాకర రూ.45నుంచి 55వరకు,

## కడప అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 144 సెక్షన్

### - మే 14 ఉదయం నుంచి జూన్ 6 వరకకు అమలు - కడప డీఎస్పీ ఎండీ షరీఫ్

కడప కార్పొరేషన్, మే 14, ప్రభాతవార్త: కడప అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈనెల 14వ తేదీ ఉదయం నుంచి జూన్ 6 వరకు జిల్లా ఎన్నికల అధికారి (జిల్లా కలెక్టర్) జారీ చేసిన సెక్షన్ 144 అములో ఉంటుందని కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ తెలిపారు. ఏపీ రాష్ట్ర శాసనసభకు మరియు లోక్ సభకు సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి మరియు ఎన్నికల నిర్వహణలో అవాంఛనీయ సంఘటనలను నివారించడానికి కడప నియోజకవర్గ పరిధిలోని కౌంటింగ్ సెంటర్‌గా గుర్తించిన మౌలానా అబ్దుల్ కలాం నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ పరిసర ప్రాంతంలో కింద తెలిపిన విధంగా సీఆర్‌పీసీ 1973లోని సెక్షన్ 144 అమలులో ఉంటుందన్నారు. 5 అంతకంటే ఎక్కువ మంది గుమ్మికూడడం 144 సెక్షన్ కింద నేరంగా పరిగణించడం జరుగుతుందన్నారు. బహిరంగ సభలకు మరియు ఇతర ఎటువంటి ఎన్నికల ప్రచారానికైనా ముందస్తు అనుమతులు తప్పనిసరి, బహిరంగ ప్రదేశాల్లో పటాసులను కాల్చడం నిషిద్ధం. ఈ నియమ నిబంధనలు జూన్ 6 వరకు ఉంటాయని కడప డీఎస్పీ తెలిపారు. ఈ నియమ నిబంధనలు ఏ వ్యక్తనా పాటించకపోతే ఐపీసీ సెక్షన్ 188 కింద శిక్షార్హులవుతారని డీఎస్పీ తెలిపారు. ఈనెల 31 వరకు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, నిరసనలు చేపట్టాలంటే 24 గంటల ముందు లిఖితపూర్వకంగా పోలీసు వారికి అర్జీ ఇచ్చి వారి నుంచి అనుమతి తీసుకోవాలి. అలా కాని పక్షంలో చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారన్నారు.

# బరువెక్కిన..ఎరువుల ధరలు

## -డిఏపి బస్తాపై రూ.200 పెంపులాభ పడుతున్న వ్యాపారులు...దగ పడుతున్న రైతన్నలు

రామసముద్రం, మే 14 ప్రభాతవార్త :

అసలే వ్యవసాయం గిట్టుబాటు కాక సతమతమవుతున్న రైతులకు పెరిగిన ఎరువులు ధరలు గుండెల్లో బరువును పెంచాయి. రైతు సంక్షేమమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేసు_న్నాయని ఊకదంపడు ఉనన్యాసాలు చేస్తూ డప్పాలు కొట్టుకునే ప్రభుత్వాలు రైతుల గుండెల్ల బండలు వేస్తున్నారనే విమర్శలు బహిర్గంగా వినపడుతున్నాయి. ఒక్క డిఏపి బస్తాపై కేంర్దం రూ.200వంతున పెంచి రబీ సాగుకు సిద్దమవుతున్న రైతులకు భారం మోపారు. మండలంలో సేంద్రీయ ఎరువులు వాడకాన్ని తగ్గించి రసాయనిక ఎరువులు వాడుతున్న రైతన్నలకు ఈ ఎరువులు ధరలు పెంపుతో ఆశలు నిరుగారుతున్నాయి. వరిరైతులు ముఖ్యంగా ఎకరాకు డిఏపితో పాటు అనేక రకాలైన రసాయనిక ఎరువులు వాడకం వల్ల పెరిగిన ధరలతో సుమారు రూ.25నుంచి 30వేల వరకు ఎరువులు వాడుతారు. ముఖ్యంగా అక్టోబర్, నవంబర్ నెలల్లో వరిపైరుకు అనుకూలంగా ఉంటుంది. సీజన్‌లో అధిక దిగుబడి రావడానికి ఈ రసాయనిక ఎరువులు వాడుతారు. పెరిగిన ఎరువుల రేట్లకు బదులుగా దిగుబడికి అనుకూలంగా రేట్లు లేకపోవడంతో రైతుల ఆశలు వమ్ము అవుతున్నాయి. డిఏపి క్లాంప్లెక్స్ ఎరువులు ఎక్కువగా వాడుతున్నా రైతుల ఆవసరాలను ఆసరాగా చేసుకొన్న ఎరువుల కంపెనీల యజమానులు ధరలను ఇబ్బడి ముబ్బడిగా పెంచుకుంటూ పోతున్నారని రైతులు చెబుతున్నారు. పెరిగిన ఎరువుల ధరలతో రైతులకు పెనుభారంగా మారింది. ఎరువుల ధరలు పెరగడంతో సాగు చేయడానికి అప్పులు పాలు కావాల్సి



వస్తుందని తెలిపారు. గతంలో ఎకరా వరిసాగు చేయాలంటే సుమారు రూ.2 లేక 3వేలు మాత్రము ఖర్చు అయ్యేదని పెరిగిన ఎరువుల ధరలతో ఎకరా సాగుకు రూ.సుమారు 15నుంచి 20వేలు వరకు ఖర్చు వస్తోందని తెలిపారు. పెరిగిన ఎరువుల ధరలతో పాటుగా దిగుబడికి గిట్టుబాటు ధరలు లేక రైతులు అనేకమంది అప్పులు పాలు కావడమే కాకుండా సాగు చేయడమే ముగింపు బీడు పొలాలుగా మార్చుకొంటున్నారని తెలిపారు. మడి కింద ఎకరాలు వేసే రైతు అర ఎకరాలకు, కుంటలకు వచ్చేశారు. ఏది ఏమైనా ఎటు చూసినా రైతులకు పంట ధరల విషయంలోనూ, ఎరువుల విషయంలోనూ అమాంతంగా రేట్లు పెరిగిపోయి దగాపడుతున్నాడే తప్పా చేసిన అప్పులు తీర్చే మార్గం కనపడలేదని ఆవేదన చెందుతున్నాడు.

# గెలుపు తమదంటే..తమదే

## ప్రధాన ఎమ్మెల్యే అభ్యర్థులు వెల్లడి

మదనపల్లె, మే 14 ప్రభాతవార్త :

సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీనే గెలుపొంది అధికారంలోకి రావడం ఖాయమంటూ ప్రధాన పార్టీలకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు విలేకర్లకు వేర్వేరుగా వెల్లడించారు. మంగళవారం వైకాపా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డిలతో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే తమ పార్టీని గెలిపిస్తాయంట వెల్లడించారు. ప్రధానంగా మహిళలు ఎక్కువ శాతం ఓటింగ్‌లో పాల్గొనడం పట్ల వైకాపా గెలుపు సునాయసం అన్నారు. రాష్ట్రంలో మళ్ళీ వైకాపానే అధికారం చేపడుతుందన్నారు. పోలింగ్ శాతం ఎక్కువ కావడమే తమ పార్టీకి మంచి



చేకూరుతుందన్నారు. అనంతరం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తమ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలే ఈ ఎన్నికల్లో గెలుపుకు దోహదపడుతాయన్నారు. ఎన్నికల పోలింగ్‌లో ఎక్కువ శాతం ఓటర్లు పాల్గొనడం ప్రభుత్వ వ్యతిరేకానికి నిదర్శనమన్నారు. మదనపల్లెతో పాటు రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు అధికారం చేపడుతారన్నారు. ఇరువురు అభ్యర్థులు ఎవరికి వారు ఫలితాలపై ధీమా వ్యక్తం చేయడం జరిగింది.

## సాధారణ ఎన్నికలలో భాగంగా

# పీలేరులో 81.09 శాతం పోలింగ్

పీలేరు, మే 14ప్రభాతవార్తః 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సోమవారం 163 అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో 81.09 శాతం ఓట్లు పోలైయ్యాయి. మంగళవారం పీలేరు ఆర్ఓ, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ మీడియాకు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో పోలైన ఓట్ల వివరాలను ప్రకటించారు. నియోజకవర్గంలోని ఓటర్లు పురుషులు 1,14,962 మంది, మహిళా ఓటర్లు 1,19,624 మంది ఇతర ఓటర్లు 22 మంది మొత్తం 2,34,608 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 93,854, మహిళలు 96,364 మంది , ఇతర ఓటర్లు 16 మంది మొత్తం1,90,234 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 81.09 శాతం ఓట్లు పోలైయ్యాయి. వీటితోపాటు 2,752 మంది పోస్టల్ బ్యాలెట్, 432 మంది సర్వీస్‌ఓట్లు కూడా ఉన్నాయి.

మండలాల వారిగా ః

| మండలం | మొత్తం ఓటర్లు | పోలైన ఓట్లు | పోలింగ్ శాతం |
|---|---|---|---|
| 1. గుర్రంకొండ | 34,777 | 29,646 | 85.25 |
| 2. కలకడ | 27,913 | 23,666 | 87.33 |
| 3. కేవి.పల్లె | 31,910 | 26,724 | 89.29 |
| 4. వాల్మీకిపురం | 36,533 | 30,579 | 83.70 |
| 5. కలికిరి | 40,686 | 32,261 | 79.29 |
| 6. పీలేరు | 62,789 | 47,358 | 81.09 |

పై విధంగా ఓట్లు నమోదైనట్లు ఆర్ఓ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు.

## మధ్యవర్తిత్వం అనే అంశంపై న్యాయవాదులకు అవగాహన

కడప కార్పొరేషన్, మే 14, ప్రభాతవార్త: కడప కోర్టు ప్రాంగణంలో ఉన్న న్యాయ సేవా సదన్, కడప బార్ అసోసియేషన్ సభ్యులకు మరియు న్యాయవాదులకు మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ మధ్యవర్తిత్వం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వం అనేది ఒక ప్రక్రియ, ఇది వివాదాలను పరిష్కరిస్తున్న మంచి పద్ధతి. ఇది వివాదాలను పరిష్కరిస్తున్న మంచి పద్ధతి, విభాగం 89 సీపీసీ, ఆర్డర్ 1 రూల్ 10 ప్రత్యామ్నాయ నియమాలు 2017, సుప్రీంకోర్టు మధ్యవర్తిత్వం రాజీనామా మరియు ప్రాజెక్టు కమిటటీ నిబంధనలు 2015, మధ్యవర్తిత్వ చట్టం 2023, సెక్షన్ 89 ఆర్డర్స్, ఎక్స్ ఎల్ఏ, 1సీ, 1డీ మరియు ట్రిపుల్‌ఎక్స్ 2-ఎ యొక్క సివిల్ ప్రొడక్షన్ కోడ్ 1908, మధ్యవర్తిత్వం మరియు రాజీ చట్టం 1996 స్థాపనలను చేయడానికి నిబంధనలను చేస్తుంది. మీడియేషన్ యాక్ట్ 2023, సెక్షన్ 6, 320 సీఆర్‌పీసీ తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి ఎం.శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్, మధ్యవర్తిత్వ న్యాయవాది శ్రీమతి చంద్రకాంతమ్మ, బార్ ప్రెసిడెంట్ గుర్రప్ప, న్యాయవాదులు పాల్గొన్నారు.

# వైభవంగా కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు

మదనపల్లె, మే 14 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో మంగళవారం నుంచి అమ్మవారి జయంతి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. 14నుంచి ఈనెల 20వరకు జయంతి ఉత్సవాలు జరగనున్నట్లు ఆర్యవైశ్య కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం 14న పూజలు ప్రారంభం అయ్యాయి. వారం రోజులు పాటు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తాదులు ఉత్సవాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరారు. ఆలయకమిటీ ఛైర్మెన్ ఓంప్రకాష్ ఆధ్వర్యంలో పూజలు ప్రారంభమయ్యాయి. 18న అమ్మవారి జయంతి సందర్భంగా పట్టణంలో ఊరేగింపు జరుగుతుందన్నారు.



# జాతీయ లోక్ అదాలత్‌పై అవగాహన సదస్సు

కమలాపురం, మే 14, ప్రభాతవార్త:

కమలాపురం కోర్టు ఆవరణలో మంగళవారం కమలాపురం జూనియర్ సివిల్ జడ్జి ఎన్.లావణ్య ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ జరిగే జాతీయ లోక్ అదాలత్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీ మార్గం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కక్షిదారులకు న్యాయవాదులు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం చేసుకున్న తరువాత ఇరు పార్టీలు స్నేహభావంతో ఉంటారన్నారు. రాజీ మార్గం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కక్షిదారులకు న్యాయవాదులు అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయవాదులు మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారుల కేసులను పరిష్కరించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.పుష్పరాజు, సహాయ కార్యదర్శి ఉదయ్ కిరణ్, న్యాయవాదులు నారాయణరెడ్డి, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



# మిట్స్ విద్యార్థులకు ఇంటర్నషిప్

కురబలకోట, మే 14 ప్రభాతవార్త :



కురబలకోట మండలం అంగళ్ళు సమీపాన ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో మూడవ సంవత్సరం చదివే విద్యార్థులు డిఆర్‌డిఓ సంస్థలో ఇంటర్నషిప్ విజయవంతంనగా పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. ఈ విద్యార్థులు స్టడీఆఫ్‌క్సిలిర్స్ ఎఫ్‌పిజిఏ అండ్ ఇంప్లిమెంటింగ్ కస్టమ్ ఐపికోర్ యూసింగ్ క్సిలింక్స్ ప్లాట్ పార్మ్ అనే అంశంపై చైతన్యలక్ష్మి, సాయిభవ్యశ్రీలు మూడునెలల పాఉట ఇంటర్న్‌షిప్‌లో పాలొని విజయవంతం చేశారు. ఈ విద్యార్థులకు డిఆర్‌డిఓ సంస్థచే ప్రశంసాపత్రాన్ని అందజేశారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, విభాగాదిపతి డాక్టర్ రాజశేఖరన్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## టీడీపీ నాయకుడు సుభాష్‌రెడ్డిపై దాడి అమానుషం

### - తమ నాయకులకు అండగా ఉంటాం అధైర్యపడొద్దు

### - టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి



ఓబులవారిపల్లె, మే 14, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండలం అనంతసముద్రంలో పోలింగ్ బూతుకు సంబంధించిన విషయంలో టీడీపీ నాయకులు సుభాష్‌రెడ్డి అలియాస్ గంగిరెడ్డిపై వైసీపీ నాయకులు మరియు గూండాలు కొల్లం గంగిరెడ్డి వర్గీయులు దాడి చేసి గాయపరచడం హేయమైన చర్య అని ఇలాంటి గూండా రాజకీయాలు చేయడం సబబు కాదని టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి ఖండించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సీటీ సుభాష్‌రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా ఎన్నికల్లో వైసీపీ నాయకులు ఓటమి భయంతో టీడీపీ నాయకులు, జనసేన కార్యకర్తలు, ఏజెంట్లపై దాడి చేయడం సబబఉ కాదని విమర్శించారు. అనంతరం జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ కూటమి సభ్యులు రాజకీయ ఎదుగుదలను ఓర్చుకోలేక ఓటమి భయంతో వైసీపీ నాయకులు పనిగట్టుకొని కొల్లం గంగింరెడ్డి బాబుల్‌రెడ్డిలు రౌడీలతో మా కార్యకర్తలపైన ఏజెంట్ల పైన దాడులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. సంబంధిత ఉన్న అధికారులు పోలీసులు విచారించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తులంపేట మండలం టీడీపీ నాయకులు రామకృష్ణనాయుడు, వాసుదేవరెడ్డి, దేవరకొండ నరసింహులు, శివయ్య నాయుడు చిన్నమణి, రంప మధుసూదన్‌రెడ్డి, వందల సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు జనసేన నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గ్రామానికి తరలివచ్చి సుభాష్‌రెడ్డి అలియాస్‌గంగిరెడ్డిని పరామర్శించి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాథకు అంత్యక్రియలు

కమలాపురం, మే 14, ప్రభాతవార్త:

మండలంలోని విభరాపురం గ్రామం మసీదు వద్ద జీవనం సాగిస్తూ ఉన్న రాముడు(70) మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. ఈయనకు ఎవరూ లేకపోవడంతో మన ఊరు సేవా సమితి వారు అంత్యక్రియలు నిర్వహించారు. మన ఊరి సేవా సమితి అధ్యక్షుడు శీలం శ్రీనివాసులు, సభ్యులు ఆంథోని, శ్రావణ్, పుల్లయ్య, బాబు, కలిసి అంత్యక్రియలు చేశారు.



# దళిత మాదిగలపై దాడి చేసిన మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి

## రఘురామిరెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలి- ఎంఆర్‌పీఎస్ నాయకుల డిమాండ్

కడప వైద్యవిభాగం, మే 14, ప్రభాతవార్త: దళిత మాదిగ సామాజిక వర్గంపై దాడి చేసిన మైదుకూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామిరెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని ఎంఆర్‌పీఎస్ మహాజన సోషలిస్ట్ పార్టీ అధికారి ప్రతినిధి మాతయ్య మాదిగ, జిల్లా అధ్యక్షులు కె.ఎస్.రాజు మాదిగ, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాదిగలు అన్నారు. మంగళవారం వైఎస్‌ఆర్ ప్రెస్‌క్లబ్‌లో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ కడ జిల్లా మైదుకూరు నియోజకవర్గం చాపాడు మండలం చిన్న గురువలూరు గ్రామంలో సార్వత్రిక ఎన్నికలలో బూతు నెం 168లో టీడీపీ మద్దతుగా కుచ్చుపాప ఉగ్రనరసింహ, వినోద్‌కుమార్ మాదిగ సామాజికానికి చెందిన వీరు టీడీపీ మద్దతుగా పోలింగ్ బూతులో ఏజెంట్‌లుగా కూర్చోవడం జరిగింది. దళితులు అయిన వీరు ఏజెంట్లుగా కూర్చోవడం చూడలేక వారిపై వైసీపీ అభ్యర్థి శెట్టిపల్లి రఘురామిరెడ్డి అనుచరులు కలిసి రాళ్ళు, కర్రలు, మారణాయుధాలతో బూతులో నుంచి ఈడ్చుకొని వచ్చి దాడి చేశారు. దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహ మాదిగ, స్వర్ణలత, మంజుల పాల్గొన్నారు.



## వైసీపీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని పరామర్శించిన నాయకులు, కార్యకర్తలు

ముద్దనూరు, మే 14, ప్రభాతవార్త:

సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జమ్మలమడుగు పట్టణ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో పోలింగ్ బూత్ 116, 117లోఎన్డీఏ కూటమి, వైసీపీ వర్గాల మధ్య రాళ్ల దాడి జరిగిన ఘటనలో ఎమ్మెల్యేకు చిన్నపాటి గాయం కావడం





విధితమే. మంగళవారం నాడు ముద్దనూరు మండల మాజీఎంపీపీ మునిరాజా రెడ్డి ఇంటికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రావడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున చేరుకొని ఎమ్మెల్యేను పరామర్శించారు. ఇక్కడి నుండిఎమ్మెల్యే నాయకులు, కార్యకర్తలతో జమ్మలమడుగు వైసీపీ కార్యాలయానికి వెళుతుండగా, జమ్మలమడుగు పట్టణంలో 144సెక్షన్ అమల్లో ఉండగా, ఎస్ఈబి అడిషనల్‌ఎస్పీ వెంకట్రాముడు, జమ్మలమడుగు డీఎస్పీ యశ్వంత్, సీఐ దస్తగిరి ఘటనా స్థలానికి చేరుకొని కార్యకర్తలను, నాయకులను ఎమ్మెల్యే జమ్మలమడుగు పట్టణానికివెళ్లకూడదని శాంతి భద్రతల కారణంగా ఎమ్మెల్యేను హౌస్ అరెస్ట్ చేసి ఎమ్మెల్యేను సొంతగ్రామం నిడిజువ్వి గ్రామానికి వెళ్లాలని సూచించారు. ముద్దనూరు పట్టణంలోనిమాజీ ఎంపీపీ ముని రాజారెడ్డి ఇంటి సమీపంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలె చోటు చేసుకోకుండా కేంద్ర బలగాలతో ఎస్ఐ మైనుద్దీన్ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటుచేశామన్నారు.

## ఎన్నికల ఫలితాలపై జోరుగా బెట్టింగులు

### - యంత్రాంగం నివారించకుంటే అమాయకులే బలి

చిట్వేలి, అర్బన్, మే 14, ప్రభాతవార్త:

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సోమవారం రోజున ముగియడంతో పలితాలపై మంగళవారం నుంచి జోరుగా బెట్టింగులు సాగుతున్నాయి. అభ్యర్థుల భవితవ్యం ఈవీఎం పెట్టెలో దాగి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. కాగా వైసీపీ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం చేకూరిందని ప్రజలంతా మా వైపే ఉన్నారని వై నాట్ 175 అంటూ నినాదాలు చేసిన నాయకులు నిన్నటి ఓటింగ్ సరళితో వెనక్కు తగ్గిన సంగతి అందరూ గుర్తించాలని పలువురు మేధావులు అంటున్నారు. ఓ వైపు మార్పు కావాలని కోరుకుంటూ కూటమికి అనుకూలంగా ఓటింగ్ జరిగిందని విజయం చేకూర వచ్చునన్న మాటలు వినబడుతున్నాయి. తమ నాయకులపై విశ్వాసం వల్లనో, స్థానిక నాయకుల మాటలకు భ్రమపడో అమాయక ప్రజలు ముందు వెనక ఆలోచించక లక్షలు బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ తంతు చిట్వేలి మండలంలోనే కాదు నియోజకవర్గ వ్యాప్తంగా జోరుగా కొనసాగుతూ ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా ప్రధాన పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లు ఓటింగ్ జరగడంతో ఓటరు నాడి పసిగట్టి విజయం ఎటువైపు నిర్ధారించడం కష్టతరం. ఎన్నికల ఫలితాలకు ఎక్కువ రోజులు వ్యవధి ఉండడంతో ఈ బెట్టింగ్‌ల జోరు మరింతగా కొనసాగుతుందని ఆదిలోనే పోలీసు యంత్రాంగం దృష్టి సారించి అణచివేయాలని లపువురు అంటున్నారు. రైల్వేకోడూరు, రాజంపేట స్థానిక ఫలితాలతో పాటు రాష్ట్ర వ్యాప్త ఫలితాలపై ఎవరికి వారు ధీమాగా ఉండడం అతి తక్కువ మెజార్టీతోనే విజయం సాధిస్తారన్న గుస గుసలు వినబడుతున్నాయి. ఇన్ని ఇబ్బందులు మధ్య బెట్టింగ్‌లకు దిగితే తిప్పలు తప్పవని పూర్తిగా మానుకోవాలని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# దాడి ఘటనలో 11మందిపై కేసు నమోదు

చాపాడు, మే 14, ప్రభాతవార్త:

మండలంలోని చిన్న గురువలూరు గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఏజెంట్‌లపై దాడి ఘటనలో 11మందిపై కేసు నమోదు చేసినట్లుచాపాడు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెలితే..ఎన్నికలలో భాగంగా చిన్న గురువలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ వద్ద తెలుగుదేశం పార్టీ ఏజెంట్లుఅయిన్న కుచ్చుపాప ఉగ్రనరసింహాతో పాటు వినోద్‌లపై బూత్ వద్ద వైకాపా నాయకులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో ఉగ్ర నరసింహా పరిస్థితి విశమంగా ఉంది.అదేవిధంగా వినోద్ స్వల్ప గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ దాడి ఘటనకు సంబంధించి మైదుకూరు శాసనసభ్యులతో పాటు 10మంది ఆయన అనుచరులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# అందానికి ఇంటి చికిత్స



గత ఏడాది ఆన్‌లైన్‌లో ఎక్కువగా వెదికిన వాటిల్లో అందానికి ఇంటి చికిత్సలూ ఒకటి. ఎన్ని రకాల క్రీములున్నా.. సహజమైనవి చేసే మేలే ఎక్కువ మరి. మీరూ ఆ ప్రయోజనం పొందాలి అనుకుంటున్నారా? అయితే వీటిని ప్రయత్నించేయండి.

**బేకింగ్ సోడా–**యాపిల్ సిడార్ వెనిగర్.. చర్మంపై పేరుకుపోయిన మృతకణాలను తొలగించడంలో వంట సోడా బాగా పని చేసుత ంది. చెంచా వంటసోడాలో రెండు చెంచాల యాపిల్ సిడార్ వెనిగర్ చేర్చి, పేస్టులా చేసుకోవాలి. ముకాన్ని కడిగి, తడి లేకుండా తుడిచాక ఈ మిశ్రమాన్ని పట్టించాలి. పది నిమిషాల తర్వాత గాఢత తక్కువ ఉండే ఫేస్వవాష్‌తో కడిగేస్తే సరి. మెరిసే చర్మం మీ సొంతం.

**నిమ్మ..** చర్మాన్ని మెరిపించడంలో నిమ్మదీ ప్రత్యేక పాత్రే. దీనిలోని విటమిన్ సి సహజ అందం కోసం పని చేస్తుంది. ఒక నిమ్మచెక్కను సన్నటి చక్కెరలో ముంచి ముఖంపై మృదువుగా మర్దనా చేస్తే చాలు. అయిదు నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే సరి. చర్మరంధ్రాలను లోతుగా శుభ్రం చేసి, చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అలర్జీలు, యాక్నే రాకుండానూ చూస్తుంది.

**నారింజ తొక్కలతో..** చెంచా నారింజ తొక్కల పొడికి, చెంచా తేనె, చిటికెడు పసుపు కలిపి మెత్తని చూర్ణంలా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని శుభ్రమైన ముఖా నికి పట్టించి ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసి, మాయిశ్చరైజర్‌ను రాస్తే సరి. దీనిలో ఉండే సి విటమిన్ ముఖంపై ముడతలు, గీతలను తగ్గించ కలదు.

**అరటి–తేనె..** బాగా పండిన అరటి పండులో చిన్న ముక్క తీసుకొని గుజ్జులా చేయాలి. దానికి చెంచా తేనె, నాలుగైదు చుక్కలు నిమ్మరసం కలిపి, మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. దీన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి, పావుగంటసేపు వదిలేయాలి. ఆపై గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. అరటిలో పుష్కలంగా ఉండే ఎ,బి,ఇ విటమిన్లు చర్మాన్ని మృదువుగా మార్చడమే కాదు.. నల్లమచ్చలనీ తగ్గిస్తాయి. తేనెలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని తేమగా ఉంచుతాయి. □

# సంతోషానికి శత్రువు ఒత్తిడి

దంపతుల మధ్య స్నేహం, గౌరవం, ఒకరిపై మరొకరికి ప్రేమ ఉంటేనే సంపూర్ణ సంతోషం. బిజీ జీవితాల్లో ఎదురవుతోన్న ఒత్తిళ్లు వీటిపై ప్రభావం చూపుతాయి. అందుకే ఇద్దరూ కలిసి పరిష్కారం దిశగా కృషి చేసే ఒత్తిడి దూదిపింజలా దూరమవుతుంది. లేదంటే అది భార్యాభర్తల మధ్య సంతోషానికి శత్రువుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.



దైనందిన జీవితంలో ఉద్యోగం, కుటుంబ బాధ్యతల ఒత్తిడి దంపతు లిద్దరిపైనా ఉంటుంది. దీన్నుంచి తప్పించుకోవాలంటే జీవనశైలిలో మార్పులు తప్పనిసరి. ఆహారం, వ్యాయామం, నిద్ర సరిగా ఉండేలా చూసుకోవాలి. అప్పుడే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండగలం. ఎన్ని బరువు బాధ్యతలున్నా.. భార్యాభర్తలు తమకంటూ కొంత సమయాన్ని కేటాయించుకోవాలి. సమస్య వచ్చినప్పుడు తప్పు ఎదుటివారిదే అని నిరూపించడానికి ప్రయత్నించకుండా, పరిష్కారం దిశగా ప్రయత్నించాలి. అప్పుడే ఒకరిపై మరొకరికి పూర్తి భరోసా ఏర్పడుతుంది. ప్రేమ మరింత పెరుగుతుంది.

**... ఆకర్షణ ఉండేలా...**

భార్యాభర్తల మధ్య ప్రేమ, స్నేహంతోపాటు ఆకర్షణ కూడా ఉండాలి. వివాహమైన కొత్తలో జీవిత భాగస్వామిపై ఉండే ఆకర్షణ తగ్గకుండా చూసుకునే బాధ్యత ఇరువురిపైనా ఉంది. ఒకరి అభిప్రాయాలకు మరొకరు విలువ, గౌరవం ఇవ్వాలి. అప్పుడే మానసికంగానూ ఒకరికొకరు దగ్గరవగలరు. ఎక్కువగా లోచించడం. బయటి సమస్యలనూ ఇంటికి తేవడం చేయొద్దు. ఆ ఒత్తిడి వల్ల విడుదలయ్యే కార్టిసాల్ హార్మోను ప్రభావం 'సెక్స్ హార్మోన్ల పై పడి దాంపత్య జీవనంపై ఆసక్తి తగ్గుతుంది. దంపతులిద్దరూ కలిసి అరగంట ధ్యానం, వ్యాయావం చేయండి. ఇది ఇరువురినీ ద్దగర చేయటమే కాదు ఒత్తిడినీ తరిమేస్తుంది. కలిసి అందమైన, ఆహ్లాదకరమైన ప్రదేశాలకు వెళుతూ ఉంటే మనసూ తేలిక పడుతుంది. ఇద్దరి మధ్య దాంపత్య బంధం బలపడుతుంది. □

# చోటు వృథాకాకుండా..

**ఒకేసారి ఇంటికి కావాల్సిన వస్తువులు హోల్‌సేల్‌గా కొంటుంటాం. దీంతో ఇల్లంతా. సామాన్లతో నిండిపోయి ఇరుకు అనిపిస్తుంది.** అయినా.. ఇంటిని విశాలంగా కనిపించేలా చేయొచ్చు. ఇంట్లో ఉండే కొన్ని చోట్లను వృథాకాకుండా వినియోగిస్తే చాలు.

డూప్లెక్స్ ఇల్లల్లో పై అంతస్తుకి వెళ్లడానికి ఉండే మెట్ల కింద స్థలాన్ని ఖాళీగా వదలకూడదు.

ఆ చోటు ఎత్తుబట్టి ఆ ఖాళీలో గోడకు మూడు నాలుగు అలమరలొచ్చేలా ఏర్పాటు చేయాలి. వీటిలో పిల్లల బొమ్మలు, ఇంటికి ఉపయోగించే టూల్స్, స్టేషనరీ బాక్సులు, అత్యవసరానికి వెంటనే తీసుకోగలిగేలా సర్దాలి. వ్యర్థంగా ఉండే ఈ చోటును ఉపయోగకరంగా మార్చితే చాలు. అలాగే ఫర్నిచర్‌లోనే సామాన్లుంచేలా సౌకర్యాలున్నాయిప్పుడు. సోఫా, మంచం వంటివాటికి సొరుగులుండేలా తీసుకుంటే వాటిలో దుప్పట్లూ, పాత దుస్తులూ, అదనపు తలగడలూ, బొంతలు వంటివన్నీ పెట్టేయొచ్చు. వీటికంటూ ప్రత్యేక బీరువా అవసరం ఉండదు.

**సీలింగ్ కింద..** గతంలో సీలింగ్ కిందగా గదిలో ఓ వైపుగా వచ్చేలా అటక ఉండేది. ఫాల్స్ సీలింగ్ వచ్చాక ఆ ప్రాంతంలో సామాన్లనుంచడానికి ఇప్పుడు వీలుండటం లేదు. వంటింటి అలమరలపై సీలింగ్‌కు కిందగా రెండు అరలొచ్చేలా పొడవైన షెల్ఫ్ ఏర్పాటు చేయాలి. ఎప్పుడోకానీ వాడని పెద్ద పాత్రలు, హోల్‌సేల్‌గా తీసుకునే వంటింటి సరకులను ఇందులో సర్దేయొచ్చు. వంటిల్లు ఇరుకుగా అనిపించదు.

**కిచెన్‌లో...** వంటింటి దిమ్మ గోడకు సరిపడా ప్లైవుడ్ అటాచ్‌చేసి రంధ్రాలు చేస్తే చాలు. చిన్నచిన్న స్టాండ్స్ తగిలించి గరిటెలు, ఫోర్క్లు, స్పూన్లు పెట్టుకోవచ్చు. దుంపలు, ఉల్లిపాయలు, అల్లం ఉంచిన బుట్టలను తగిలించొచ్చు. అలాగే స్నానాలగదిలో చిన్న అలమర ఉంటే టవల్స్, క్లీనింగ్ లిక్విడ్స్, షేవింగ్ సామాను, సోప్స్ ఉంచొచ్చు.



**తలుపు వెనుక ...** పడకగది తలుపు వెనుక చిన్న స్టాండు అటాచ్ చేస్తే మరుసటి రోజు ధరించాల్సిన దుస్తులను ఐరన్ చేసి తగిలించేయొచ్చు. అలాగే మ్యాచింగ్ బ్యాగ్, పాదరక్షలు వంటివి కూడా భద్రపరచొచ్చు. చిన్న అద్దం, దువ్వెన వంటివి ఉంచితే మంచిది. అలాగే ఫ్రిజ్ ఉంచిన చోట పక్కగా ఉన్న గోడను చిన్న షెల్ఫ్‌లా మార్చేస్తే లెటర్స్ దినపత్రికలు, అత్యవసర బిల్స్‌కు చోటు దొరుకుతుంది.

**అడుగున ..** వంటింటి క్యాబినెట్స్ అడుగున చిన్న సొరుగుల ఏర్పాటు ఉంటే డిష్‌టవల్స్ అత్యవసరానికి కావాల్సిన కవర్లు ఉంచొచ్చు. అలాగే సింకు కిందభాగాన్ని ఖాళీగా ఉంచకుండా స్టోరేజ్‌గా మార్చొచ్చు. ఇందులో ఐరన్ స్టాండ్స్ ఏర్పాటుతో క్లీనింగ్ లిక్విడ్స్, డిష్‌వాషింగ్ సోప్స్, టిష్యూ టవల్స్ సర్దొచ్చు. □

# 'వాము'తో ఆరోగ్యం

ఈ రోజుల్లో చాలామంది అజీర్తి, దగ్గు.. వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చినా ట్యాబ్లెట్లతో తగ్గించుకుంటున్నారు. అయితే వీటిని తరచూ వాడడం ఆరోగ్యకరం కాదు. కాబట్టి వంటింట్లో లభించే వాముతో ఇలాంటి చిన్న అనారోగ్యాల్ని ఇట్టే దూరం చేసుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాంరండి.



**అసిడిటీకి దూరంగా...**

అసిడిటీతో బాధపడుతున్నారా? అయితే.. గిన్నెలో ఒక గ్లాసు నీళ్లు పోసి అందులో ఒక టీస్పూన్ వాము, ఒక టీస్పూన్ జీలకర్ర.. వేసి బాగా మరిగించాలి. అసిడిటీతో బాధపడుతున్నప్పుడు ఈ మిశ్రమాన్ని తాగితే సమస్య నుంచి తక్షణ ఉపశమనం కలుగుతుంది.

**గుండెకు రక్షణ ...** వాములో ఉండే నియాసిన్ గుండె సంబంధిత సమస్యలు దరి చేరకుండా కాపాడుతుంది.కొంచెం వామును నీళ్లలో వేసి మరిగించి రోజూ పరగడుపున తాగితే గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి.

**దగ్గు నుంచి ఉపశమనం ...**

వాములో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ యాంటీ ఫంగల్.. మొదలైన గుణాల వల్ల దగ్గు, ఆస్తమా.. వంటి ఆరోగ్య సమస్యల నుంచి విముక్తి కలుగుతుంది. అలాగే ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఆర్థ్రైటిస్ వల్ల ఏర్పడే నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

**బాలింతలకు మేలు ! ...** గర్భం దాల్చిన మహిళలకు, పాలిచ్చే తల్లులకు వాము చాలా ఉపయోగపడుతుంది. కడుపుతో ఉండే మహిళలకు సాధారణంగా ఎదురయ్యే మలబద్ధకం, అజీర్తిని ఇది దూరం చేస్తుంది. అలాగే బాలింతల్లో పాల ఉత్పత్తిని పెంచుతుంది.



**నోరు శుభ్రంగా...** వాము నూనెను టూత్‌పేస్ట్‌ల్లో, మౌత్ వాష్‌ల్లో వాడతారు. ఇది నోటిలోని బ్యాక్టీరియాతో పోరాడి నోటి నుంచి దూర్వాసన రాకుండా చేస్తుంది. అలాగేకొద్దిగా వామును నోట్లో వేసుకుని నమిలినా ఫలితం ఉంటుంది.

- నెలసరి సమయంలో చాలామంది మహిళలకు కడుపునొప్పి రావడం సహజం. అలాంటి సమయంలో వేయించిన వామును పాలలో కలిపి, వేడి చేసుకుని తాగినా ఫలితం ఉంటుంది.
- . వామును కూరలు, పకోడీలు, పరాటాలు, చపాతీలు, మొదలైన ఆహార పదార్థాల తయారీలో వాడితే అటు రుచికి రుచి.. ఇటు ఆరోగ్యానికి ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చు.
- . వాము నూనెను కీళ్ల నొప్పులున్న చోట రాస్తే నొప్పి తగ్గిపోతుంది.
- . వాము వేసి మరిగించిన నీటిని గోరువెచ్చగా అయ్యేదాకా పక్కన పెట్టాలి. ఆపై ఈ నీటితో పుక్కిలిస్తే పంటి నొప్పులు దూరమవుతాయి.
- గర్భవతులు వామును రోజూ తీసుకుంటే శరీరంలో రక్తం శుభ్రపడటంతో పాటు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. 6. వామును రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల స్థూలకాయం, అధిక బరువు నుంచి విముక్తి పొందచ్చు. □

# టైమ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి..

మనం స్నేహితులను కలవడానికి వెళ్తునప్పుడు ట్రాఫిక్ జామ్ అయిదనుకోండి. అప్పుడు మీకు ఏమనిపి స్తుంది? అబ్బా ఈ ట్రాపిక్‌లో ఎంతసేపూ సమయం గడవదే అనే కదా! అదే మరి స్నేహితులతో సరదాగా ముచ్చట్లాడు తుంటే ఏమనిపిస్తుంది. అప్పుడు టైమ్ అయిపోయిందా! అని కదా. సమయం ఎప్పుడూ ఒకలానే ఉంటుంది. మరిమనికి ఎందుకు అలా అనిపిస్తుందో తెలుసా!



'సమయమే డబ్బు', 'సమయాన్ని ఆదా చేయడం, ఖర్చుచేయడం' లాంటి మాటలు ప్రస్తుత జీవనశైలిలో మనం సమయానికి ఇచ్చే ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా ఇవి పట్టణ వాతావరణంలో నివసించే వారికి బాగాసరిపోతాయి. ఎందుకంటే వీళ్లు ప్రకృతి సూచనల కంటే ఇంట్లో గడియారాన్ని అనుసరించే రోజువారీ పనులు చేసుకుంటారు కాబట్టి. నిజానికి సమయంపై ఇంతలాధారపడడం, మన ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం చూపిస్తుందని టుర్కూ యూనివర్సిటీ చేసిన పరిశోదనల్లో వెల్లడైంది. సమయం సరిపోవట్లేదు అనే భావనా ఇందులో నుంచి వచ్చిందేనట. అందుకే నగారల్లో ఉండేవారు ఎక్కువగా ప్రకృతిలో ఎక్కువ సమయం గడిపేలా చూసుకోవాలి. అప్పుడే మనకు 'బ్యాలెన్స్‌డ్ సెన్స్ ఆఫ్ టైమ్ వస్తుంది. సహజసిద్ధ వాతావరణంలో ఉండేవారికీ, పట్టణ వాతావరణంలో ఉండేవారికీ సమయాన్ని గడపడంలో తేడా ఉంటుందట. అంతేకాదు కొంతమందిని గతంలో జరిగిన చేదు విషయాలూ, చెడు సంఘటనలూ వర్తమానంలో పదేపదే గుర్తుకు వస్తూ వేధిస్తుంటాయి. అటువంటి వారూ ప్రకృతిలో గడపడం వల్ల వాటినుంచి బయటపడ గలుగుతారట. అందుకే మన

# చిన్న చిన్న జాగ్రత్తలు చాలు

**ఆనందం గా సాగే దాపం త్యం.. ఇదేలా ఏ జంటైనా కోరుకునేది. దీనికోసం పెద్ద పెద్ద త్యాగాలే చేయక్కర్లేదు. చిన్న చిన్న జాగ్రత్తలు చాలు ఆ ప్రయాణం సజావుగా సాగేలా చేస్తుంది అంటారు నిపుణులు. ఎలాగంటే..**



✦ ఎన్నిసార్లు చేసినా కాల్ లిఫ్ట్ చేయరు చాలమంది భార్యల నుంచి వచ్చే ఫిర్యాదే ఇది. అవతలి నుంచేమో 'బిజీగా ఉన్నా. ఆ మాత్రం అర్థం కాదా' అన్న సమాధానం వచ్చేస్తుంది. చిన్న సమస్యగానే కనిపిస్తుంది కానీ.. ఆ కొద్ది సమయంలో ఏదైనా చెడు జరిగిందేమోనన్న భయం, తమన నిర్లక్ష్యం చేసునతన్నారన్న బాధ.. ఇలా వాళ్ల మనసులో ఎన్ని నెగెటివ్ ఆలోచనలు తలెత్తుతాయో తెలుసా? అలాంటప్పుడు మీటింగ్‌లో ఉన్నాను. మళ్లీ చేస్తాను' అని చెప్పి పెట్టేయొచ్చు. లేదా మెసేజ్ చేసినా మంచిదే. నెగెటివ్ ఆలోచనలకు తావుండదు. ✦ 'పొసెసివ్‌నెస్' అని అందమైన పేరు పెట్టినా.. ఫోన్ కాల్స్, మెసేజ్‌లు చెక్ చేయడం అనుమానం కిందే లెక్క. సరిగా సమయం కేటాయించట్లేదు, ఫోన్‌లోనే ఉండిపోతున్నారనిపిస్తే సాయంత్రం ఫలానా సమయం తర్వాత నో ఫోన్, సోషల్ మీడియాకి ఇ గంటలే అన్న నియమాలు పెట్టుకోండి. నిర్లక్ష్య భావన ఉండదు. ✦ పొగడ్తలు అందుకోని వారు ఎవరుంటారు చెప్పండి? కానీ మన అనుకున్న వాళ్ల నుంచి వస్తే అదిచ్చే ఆనందమే వేరు. కూర బాగున్నా, ఆయన షర్టులో అందంగా ఉన్నా చెప్పేయండి. ఇది మీ బంధంపై సానుకూల ప్రభావం చూపుతుంది. కావాలంటే ప్రయత్నించి చూడండి.✦ ఏ బంధంలో గొడవలు, చిరుకోపాలు ఉండవు? అయితే అవి ఆ సమస్యకే పరిమితం అవ్వాలి. నువ్వెప్పుడూ అంతే', పోయినసారీ అలానే చేశావు అంటూ పాతవి తవ్వుకుంటూ వెళ్లొద్దు. ఎప్పటికప్పుడు మరిచిపోండి. అలాకాకుండా చిట్టా పోగేసుకుంటూ వెళితే, ప్రేమపోయి.. అయిష్టం, కోపం వంటివి పేరుకుపోతాయి. అలా చిన్నవే కదూ.. కాకపోతే నిర్లక్ష్యం చేస్తుంటాం. వాటిని కాస్త పట్టించుకుంటే.. అందమైన బంధం మీ సొంతం. కావాలంటే ప్రయత్నించి చూడండి. □

# గోళ్ల సంరక్షణ అవసరం..

**ముసాబులో తల నుంచి కాలి గోటి వరకు అంతా పద్ధతిగా ఉండాలనుకుంటాం. ఇంతకీ.. గోళ్ల సంరక్షణ అంటే షేప్ చేయడం, రంగు వేయడానికే పరిమితం అవట్లేదు కదా!** వాటినలా వదిలేయక పట్టించుకోండి. లేదంటే ఆరోగ్యం దెబ్బతింటుంది మరి!



ఒక అధ్యయనంలో గోళ్ల కింద 32 రకాల బ్యాక్టీరియా, 28 రకాల ఫంగై పెరగడం గమ నించారు. మాటిమాటికీ గోళ్లు విరగడం, అడపాదడపా చీలికలు వంటివి గమనిస్తుంటాం కదా! ఇవి గోళ్లు ఆరోగ్యంగా లేవనడానికి చిహ్నాలే. అంతటితో ఆగుతాయా.. ఇలా సూక్ష్మజీవులకు ఆవాసంగా మార డమే కాదు, అనా రోగ్యాలకూ దారి తీస్తాయి కాబట్టి..

✻ ఆహారం ద్వారా బయోటిన్ ఎ,సి,డి,ఇ విటమిన్లు, ఐరన్, జింక్ వంటివి అందుతున్నాయా అనేది చూసుకోవాలి. ఇవి పుష్కలంగా అందే పండ్లు, కాయగూరలు, పప్పు ధాన్యాలు, నట్స్‌కి రోజువారీ ఆహారంలో తప్పక ప్రాధాన్యం ఇవ్వాలి. అవసరమైతే వైద్యుల సాయంతో సప్లిమెంట్లు తీసుకున్నా మంచిదే. చర్మానికి తేమ అవసరమని తెలుసుగా? గోళ్లూ ఇందుకు మినహాయింపు కాదు. అందుకే తగినంత నీరూ తప్పక తీసుకోవాలి.

✻. గోళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి. ఇందుకు నెయిల్ క్లిప్పర్‌నే ఉపయోగించండి. అప్పుడు ఎగుడుదిగుడుగా కత్తిరించడం, పొరలుగా లేవడం లాంటి సమస్య లుండవు. ఇంకా చర్మానికి మరీ దగ్గరగానూ గోళ్లను కత్తిరించకూడదు. ఇంటి పనంటేనే నీటితో కూడుకున్నది. కానీ పదే పదే గోళ్లు నీటిలో నానితే పొడిబారడమే కాదు, సూక్ష్మజీవులకూ ఆవాసంగా మారతాయి. అవసరమైతే బ్లౌజులు

## సగరుల ఆరాధ్య దైవం భగీరథ మహర్షి



ప్రొద్దుటూరు అర్బన్, మే 14, ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలోని నడింపల్లెలోని సగర కార్పొరేషన్ డైరెక్టర్ కార్యాలయంలో మంగళవారం భగీరథ మహర్షి జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళీ భగీరధుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. భగీరధుడుసగరుల ఆరాధ్య దైవం అని ఆయన గొప్ప తనాన్ని అందరికి వివరించారు. సగర సంఘం జిల్లా అధ్యక్షేడే మజ్జారి వీరమోహన్ మాట్లాడుతూ భగీరధుడు తన కఠోర తపస్సుతోదివి నుండి భువికి గంగను తీసుకువచ్చిన మహనీయుడని కొనిఆడారు. కార్యాక్రమంలో సగర సంఘం నాయకులు సీతంపల్లె రవి, పల్లవోలు అగ్గిరాముడు, కిరణ్, మజ్జారిశ్రీను, మజ్జారి లక్ష్మినారాయణ, వెంకటరమణ, సురేష్, సీతంపల్లె విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అగస్తేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ప్రొద్దుటూరు అర్బన్, మే 14, ప్రభాతవార్త:

పట్టణ నడిబొడ్డున ఉన్న అగస్తేశ్వరాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. ఆలయ ఈఓఅండ్ అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజి, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యులఆధ్వర్యంలోజరిగినఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజాము నుండే స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రా భిషేకములు అమ్మవారికి కుంకుమార్చనలు, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, పంచగవ్యం, రక్షాబంధనం, అఖండదీపా రాధన, దీక్షాధారణ, త్రిశూలపూజ, ప్రధాన దేవత ఆవాహణ, అగ్ని సంస్కారం, సాయంత్రం కుంకుమార్చన, వాస్తుపూజ, ధ్వజరోహణం,ధ్వజబలి కార్యక్రమాలు ఆలయ అర్చకులు, పాఠశాల గురువు, విధ్యార్థులచే ఘనంగా నిర్వహించారు.

## చిన్నమండెంలో 85 శాతం పోలింగ్ నమోదు

చిన్నమండెం, మే 14, ప్రభాత వార్త :

మండలంలోని 32 పోలింగ్ కేంద్రాలలో సోమవారం జరిగిన ఎంపి, ఎమ్మెల్యే ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండల వ్యాప్తంగా 13 గ్రామ పంచాయతీలలో 32 పోలింగ్ కేంద్రాలలో 26697 ఓట్లకు గాను 22736 ఓట్లు పోలైయ్యాయి. దీంతో 85 శాతం ఓటింగ్ నమోదయినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ సందర్భంగా శ్రీనివాసపురం బూతులో ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకున్నారు. మొబైల్ పోలీసులు రాకతో సమస్య పరిష్కారం అయింది. మళ్లీ ఎన్నికలు సజావుగా జరిగాయి. మండలంలో పలు బూతుల్లో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ జరిగింది. ప్రశాంతంగా ఎన్నికలు జరగడంతో అధికారులు, ప్రజలు, అన్ని వర్గాలు ఆనందం వ్యక్తం చేశారు.

## శ్రీనివాసపురంలో ఇరువర్గాలు ఘర్షణ



చిన్నమండెం, మార్చి 1, ప్రభాత వార్త :

మండలంలోని కొత్తపల్లె గ్రామం శ్రీనివాసపురంలో మంగళవారం ఇరువర్గాలు ఘర్షణ పడిన సంఘటనపై ఇరు వర్గాల వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువర్గాలపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు.

## ఓట్లు గుద్దుకుంటామని సతీష్‌రెడ్డి అనడం బాధాకరం

వేంపల్లె, మే 14, ప్రభాతవార్త ః

మీరు బయటకు వెళ్లండి.. ఓట్లు గుద్దుకుంటామని వైఎస్ఆర్‌సీపీ నాయకుడు సతీష్‌రెడ్డి అనడం చాలా బాధాకరం అని మండల యూనిట్ టీడీపీ ఇన్‌ఛార్జి పోతిరెడ్డి శివ, వేంపల్లె టీడీపీ ఫైనాన్స్ ఆర్గనైజరు నామ వేమ, వేంపల్లె బలిజ యువ నాయకులు ఎడాల జగదీష్‌లు అన్నారు. మంగళవారం వేంపల్లెలో వారు మాట్లాడుతూ వేంపల్లె మండలంలో, వేంపల్లెలోని కొన్ని బూత్‌లలోకి స్వయానా సతీష్‌రెడ్డి ప్రవర్తించిన తీరును వారు తప్పుపట్టారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 2014 నుండి 2019వరకు సతీష్‌రెడ్డి ప్రస్తుతం చూపించిన దౌర్జన్యాన్ని ఎందుకు చూపలేదని వారు ప్రశ్నించారు. సతీష్‌రెడ్డి వైఎస్ఆర్‌సీపీతో లాలూచీ పడ్డారని టీడీపీ యువనాయకుడు నారా లోకేష్ అనడంలో తప్పులేదని వారు అన్నారు. స్వయానా ఆయన కొడుకును కూడా సతీష్‌రెడ్డి ఎందుకు ఉసిగొల్పుతున్నారో, వేంపల్లె మండలాన్ని, ప్రజలను ఏం చేయాలనుకుంటున్నాడో, ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నాడో చెప్పాలన్నారు.




# ప్రొద్దుటూరులో ప్రజాస్వామ్య బద్దంగా పోలింగ్

### గెలుపు వైసీపీదేనని ప్రచారంలోనే స్పష్టమైందివైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మే 14, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరులో ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికల నిబంధనల మేరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని నిర్వహించిన అధికారులు పోలీస్‌శాఖకు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం స్థానిక వైఎంఆర్ కాలనీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో వైసీపీ గెలుపుపై ప్రజలు తమ ప్రచారంలోనే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, దాదాపుగా 1,97,000 మంది ప్రజలు నియోజకవర్గవ్యాప్తంగా ఓటు హక్కు వినియోగించుకున్నారని వివరించారు. మహిళలు, వృద్ధులు ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఉత్సాహం కనబరిచారని,పురుషులు కూడ అదే రీతిలో వారి ఓటు హక్కు వినియోగించుకున్నారని వివరించారు. ఎన్నికల కమీషన్, ప్రభుత్వాధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించారని,కానీ ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ రామకృష్ణ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, ఆయనపై ఎస్పీ, డిజిపి, ఈసీకి లేఖ ద్వారా తెలుపుతున్నాననిస్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్‌కు, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేసిన ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. నిస్వార్థంగావైసిపి గెలుపుకు కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. 3నెలల పాటు ఎన్నికల ప్రచారంలో వారి కృషి ప్రశంసనీయం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగాసంక్షేమం, నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగేందుకు తమని గెలిపించేందుకు ప్రజలు తమకే ఓట్లు వేశారని జూన్ 4న తెలియవుందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోగతంలో కాకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరగడం ఆనందకరమని, భవిష్యత్తులో కూడ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. జూన్ 4వ తేదిన ప్రజాస్వామ్యదే గెలుపని వివరించారు.



## ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

- అధికార ప్రభుత్వానికి వత్తాసుగా నిలబడిన పోలీసు వ్యవస్థ
- ఎమ్మెల్యే మీకు, ఎంపీ అవినాష్‌కు అంటూ ప్రలోభాలకు ప్రయత్నం
- చిత్తశుద్ధి ఉంటే సంక్షేమ పథకాల సొమ్ము ఇప్పుడు జమ చేయాలి
- అసెంబ్లీ అభ్యర్థి బీటెక్ రవి




పులివెందుల, మే 14, ప్రభాతవార్త ః పులివెందులలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా ఎవరి ఓటు వారు వేసుకునేలా పరిస్థితి కల్పిస్తామని, పులివెందుల ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అసెంబ్లీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు స్వచ్ఛంధంగా తరలివచ్చి ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకుని పోలింగ్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నేను వెళ్లినప్పుడు ఓటర్లు కూడా ఓట్లు తమకు వేస్తున్నారని స్వచ్ఛందంగా మద్దతు తెలిపారని అన్నారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు అందరు తమకే ఈ ఎన్నికల్లో మద్దతు తెలిపారన్నారు. పులివెందుల చరిత్రలో పులివెందుల ఎప్పుడూ జరగని విధంగా ఫ్రీ అండ్ ఫెయిర్ పోలింగ్ జరగడంతో ప్రజలే తెదేపా వారిని అభినందిస్తున్నారన్నారు. పోలీసులు వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రిగా ఉంటాడనే ఉద్దేశంతో పోలీసు వ్యవస్థ వారికి అనుకూలంగా పనిచేసిందన్నారు. వైకాపా వారు గుంపులుగుంపులుగా పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్నా ఏమీ అనలేదన్నారు. దానివలన మా ఏజంట్లను భయభ్రాంతులకు లోను చేసి ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నాలు చేశారని, కానీ మా ఏజంట్లు భయపడకుండా సైక్లింగ్ చేయనివ్వకుండా పోరాడారన్నారు. పోలీసు వ్యవస్థ సహకరించి ఉంటే బాగుండేదన్నారు. మధ్యాహ్నం 3.00గంటల తరువాత వైకాపా వాళ్లు ఎమ్మెల్యే మీకు, ఎంపీకి మేము వేసుకుంటామని మా ఏజంట్లను ప్రలోభ పెట్టే స్థాయికి దిగజారారన్నారు. అసలు సీఎంకి ఎన్నికలు జరిగాయా లేకుంటే ఎంపీకి జరుగుతున్నాయా అర్థం కాలేదన్నారు. మా ఏజంట్లను ప్రభావితం చేస్తోంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారన్నారు. షర్మిళమ్మ గెలుస్తుందనే ఉద్దేశంతోనే ఎంపీ ఓటు వైఎస్ఆర్‌సీపీకి వేసుకుంటామని అన్నారా అని ఆయన ప్రశ్నించారు. కొన్ని సంక్షేమ పథకాలను ఎన్నికలకు ముందు డబ్బులు వేయాలని చూశారని, ఎన్నికల కమీషన్ అడ్డంకుల వలన వేయలేకపోయారన్నారు. ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలు అయిపోయాయని, ఇప్పుడు రెండు, మూడు రోజుల్లో ఆ డబ్బులు మొత్తం వేయాలని, అప్పుడు వారికి నిజాయితీ ఉన్నట్లు ఒప్పుకోవచ్చని తెలిపారు. సీఎస్‌ని అడ్డుపెట్టుకుని వాళ్ల కాంట్రాక్టర్లకు ఆ డబ్బులు వేసుకుంటారని అన్నారు. ప్రజలకైతే ఆ డబ్బులు వేయరని అనుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దేవిరెడ్డి సంజీవరెడ్డి, బాలస్వామిరెడ్డి, షబ్బీర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటములపై ఎవరి ధీమా వారిది

### మెజార్టీ స్థానాలపై జోరుగా బెట్టింగులు





మదనపల్లె, మే 14 ప్రభాతవార్త :

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీల నాయకులు ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో తామే గెలుస్తామంటూ ప్రధాన రాజకీయ పార్టీలైన తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు ధీమాగా ఉంటున్నారు. గెలుపు ఓటములకు సంబధించి భారీగా బెట్టింగులు కట్టుకునేందుకు కసరత్తులు చేస్తున్నారు. ఓవైపు ఎమ్మెల్యే అభ్యర్థి, మరో వైపు ఎంపి అభ్యర్థి గెలుపు ఓటములపై బెట్టింగులు వేస్తుండగా రాష్ట్రంలో అధికారానికి సంబంధించి ఏ పార్టీ వస్తుందన్న దానిపై కూడా బెట్టింగులు వేసుకునేందుకు సిద్దపడుతున్నారు. ముఖ్యంగా టిడిపి, వైఎస్ఆర్ పార్టీ నాయకులే గెలుపు ఓటములకు సంబంధించి బెట్టింగులు వేసుకొంటున్నట్లు తెలిసింది. రాయలసీమలో ఎన్ని స్థానాలు వస్తాయి, కోస్తా, ఆంధ్రాల్లో ఎన్ని ఎమ్మెల్యే స్థానాలు, ఎంపి స్థానాలు వస్తాయన్న వాటిపైనే బెట్టింగులు జరుగుతున్నట్లు తెలిసింది. ఇక సర్వేల ఆధారంగా కూడా బెట్టింగులు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. 20రోజులు పాటు బెట్టింగు రాయుళ్ళు గెలుపుఓటములపై లక్షలాది రుపాయలు బెట్టింగులు వేసుకునేందుకు కసరత్తులు ప్రారంభిస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో మెజార్టీపై కూడా బెట్టింగులు వేసుకునేందుకు సిద్దపడుతున్నారు. ఏది ఏమైనా ఎన్నికల ఫలితాలు వెల్లడికి వ్యవధి ఎక్కువుగా ఉండడం వల్ల ఇటు రాజకీయ నాయకుల్లో, అటు పోటీ చేసిన అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంటోంది. ఏ బూతులో ఎన్ని ఓట్లు పోల్ అయ్యాయి. పోలైన ఓట్లు ఏ పార్టీకి ఎక్కువ వచ్చాయి అన్న వాటిపై కూడా లెక్కలు వేసుకొంటున్నారు. గత సార్వత్రిక ఎన్నికల పోలింగ్ శాతం, ప్రస్తుతం జరిగిన పోలింగ్‌శాతాన్ని బేరీజు వేసుకొంటూ పందాలు కాస్తున్నారు. గతం కంటే ఈ ఎన్నికల్లో ఎక్కువ ఎన్నికల పోలింగ్‌శాతం జరగడం పట్ల ఓటర్లు ఏ పార్టీకి తీర్పు ఇచ్చారో అందరి వేచి చూడాల్సిందేనంటూ పలువురు చర్చించుకొంటున్నారు. తెలుగుదేశం పార్టీకి అవకాశం ఇస్తారా, అధికారంలో ఉన్న పార్టీకే ఓటర్లు మద్దతు ఇచ్చారా అన్న విషయం ఎన్నికల ఫలితాల రోజు తెలియనున్నది.

## కొండెక్కిన

# కూరగాయల ధరలు

బీరకాయ రూ.30నుంచి 40, వంకాయలు రూ.50నుంచి 60, బెండకాయ రూ.70నుంచి80, ముల్లంగి రూ.80, బీన్స్ రూ.55, క్యారెట్ రూ.70, బీట్‌రూట్ రూ.75, చిన్నఎర్రగడ్డలు రూ.90, కొత్తిమీర కట్ట రూ.20నుంచి 30, ఎర్రగడ్డలు కిలో రూ.25నుంచి30, ఉల్లగడ్డలు రూ.30నుంచి 40, తెల్లగడ్డలు రూ.200నుంచి 300, అల్లం రూ.100నుంచి ధరలు పలికాయి. ఇక ఆకుకూరలు ఏ కట్ట కొనుగోలు చేయాలన్నా రూ.20కి పైమాటే పలుకుతోంది. సామాన్య ప్రజలు కొనుగోలు చేయలేని విధంగా మారింది. సాధారణంగా కిలో రూ.10నుంచి 20లు పలికే కూరగాయల ధరలు రూ.50ల పైమాటగా పలుకుతుండడంతో ప్రజలందరికి కూరగాయలు అల్లంత దూరాన ఉంటున్నాయి. వారపుసంతలో కూరగాయలు కొనుగోలు చేసేందుకు ప్రజలు వెనుకంజు వేస్తున్నారు. కొనలేం...తినలేమంటూ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పంట దిగుబడి తగ్గడంతో కూరగాయల ధరలు అధికంగా పెరిగాయని పలువురు చెబుతున్నారు. పట్టణ





సరిహద్దు ప్రాంతాలుగా ఉంటున్న కర్నాటక, తమిళనాడు ప్రాంతాల్లో కూడా కూరగాయల ధరలు ఎక్కువుగా ఉండడంతో అక్కడి వారు కూడా ఇక్కడ కొనుగోలు చేసుకునేందుకు వస్తుంటారు. రాష్ట్రంలోని మదనపల్లె మార్కెట్‌యార్డు టమోటా వ్యాపార లావాదేవీలకు పేరు పొందింది. ఇక్కడ నుంచి కర్నాటక, తమిళనాడు,ఒడిస్సా, చత్తీష్‌గడ్, మహరాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతాయి. టమోటాకు ఆ ప్రాంతాల్లో ఎక్కువ డిమాండ్ ఉండడం వల్లే ధరలు భారీగా పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు భారీగా పెరగడంతో సాగు చేసిన రైతులు ఆనందోత్సవాల్లో ఉంటున్నారు. కూరగాయలు అధిక ధరలు ఉండడంతో పలువురు కొనుగోలు చేసేందుకు భయపడాల్సి వస్తోంది.

